ఉచిత వైద్య శిబిరానికి స్పందన


పరీక్షలు చేయించుకుంటున్న రోగులు

నిజాంపేట్ : ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ భవనంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు ప్రవళిక, శ్రావణ్య, మల్లారెడ్డి డెంటల్ ఆసుపత్రి డాక్టర్ రోహిత్, వైద్య నేస్తం బీపీ, షుగర్ మెడికల్ క్యాంప్ కన్వీనర్ వి.శ్రీనివాసరావు, కె.శంకరరావు, కృష్ణయ్య, పిక్సెల్ ఐ హాస్పిటల్ ఆప్టోమెట్రిక్ రాజేశ్వరి, మహేందర్, సుందరయ్య భవనం కన్వీనర్ సీహెచ్ఎం చారి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎంపీకి వినతి పత్రం ఇస్తున్న శేఖర్ యాదవ్

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకుడు జేకే శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని శేఖర్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి , 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు పాల్గొన్నారు

రోడ్డుపై నిలిచిన వరద తొలగింపు


మరమ్మతులు పరిశీలిస్తున్న బీజేపీ నేత భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్: ఇటీవల కురిసిన వర్షాలకు జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ పరిధిలోని ఉడ్స్ కాలనీలో రోడ్డుపై వరద చేరింది. ఈ విషయమై ఫిర్యాదు అందుకున్న బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అధికారులతో మాట్లాడి రోడ్డుపై నిలిచిన నీటిని జేసీబీతో సోమవారం తొలగింపజేసి మరమ్మతులు చేయించారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేసిన వారికి ఫైన్



దుండిగల్: 100 రోజుల ప్రణాళికలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై దుండిగల్ మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపించారు. సోమవారం గార్చేజీ వనరబుల్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అధికారులు చెత్త వేస్తున్న వారిని గుర్తించి రూ.2500 వరకు జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని, చెత్త సేకరణ ఆటోలకు అందించాలని సూచించారు.

బాక్స్ నాలాలపై పట్టింపేది..?

- ఓ వైపు వ్యర్థాల డంపింగ్.. మరోవైపు అక్రమ పార్కింగ్
- పగిలిపోతున్న నాలాల పైకప్పు
- అందులోకే చేరుతున్న చెత్తాచెదారం
- పట్టించుకోని సర్కిల్ అధికారులు


బాక్స్ నాలాపై పోసిన వ్యర్థాలు

చింతల్: ఏటా వర్షాకాలంలో వస్తున్న వరదలతో పలు బస్తీలు, ఇళ్లలోకి నీరు చేరి జలమయంగా మారతున్నాయి. అయితే వాటి నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఈసారి కూడా వరద తిప్పలు తప్పేలా లేవని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాకాలానికి ముందే నాలాలను శుభ్రం చేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు స్థానికంగా ఉండే కొందరు ఇళ్ల యజమానులు నాలాలను ఇష్టారాజ్యంగా మార్చేసుకుంటున్నారు. నాలాలపై ఇంటి సామగ్రిని డంప్ చేయడంతో పాటు వాటిపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. చింతల్ డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్, చంద్రానగర్, రంగనగర్, శివనగర్, చింతల్ తదితర బస్తీలు కాలనీలు వర్షం వచ్చిన ప్రతిసారి నీటమునుగుతున్నాయి. ఈ బస్తీలోని ఓపెన్ నాలాలు, బాక్స్ నాలాలు శిథిలావస్థకు చేరినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. హెచ్ఎంటీ జంగల్ నుంచి వచ్చే వరద నేరుగా విజయనగర్ కాలనీ, భగత్ సింగ్‌నగర్, చింతల్, చంద్రానగర్‌ల మీదుగా గణేశ్‌నగర్ నాలాలో కలుస్తోంది.

నిరుపయోగంగా బాక్స్ నాలాలు..

వందలాది ఎగరాల్లో విస్తరించిన హెచ్ఎంటీ పరిశ్రమ ఖాళీ జాగా మీదుగా వచ్చే వరద నేరుగా విజయనగర్ కాలనీ, భగత్ సింగ్‌నగర్ నుంచి దిగువన ఉన్న బస్తీల నుంచి మురుగునీరు, వరద గణేశ్‌నగర్ నాలాలో కలుస్తాయి. భగత్‌సింగ్‌నగర్‌లో హెచ్ఎంటీ మీదుగా వచ్చే వరద నీటి బాక్స్‌నాలాపై స్థానికులు ఇష్టారాజ్యంగా చిన్నపాటి, భారీ వాహనాలను నిలుపుతున్నారు. మరికొంతమంది ఇసుక, కంకరను బాక్స్ నాలాలపై డంపింగ్ చేస్తున్నారు. దీంతో బాక్స్ నాలాపై వేసిన సిమెంట్ బిళ్లలు విరిగి వరద, మురుగు నీటి ప్రవాహాలకు అడ్డు పడుతున్నాయి. దీని కారణంగా వర్షం వచ్చిన సమయంలో చెత్తాచెదారం పేరుకుపోయి వరద సాఫీగా వెళ్లకుండా రోడ్లపైకి వచ్చి ఇళ్లలోకి చేరుతోంది. మరికొంతమంది బాక్సనాలాపైనే మిక్సింగ్ మిల్లర్ వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు, టెంట్ హౌస్ సామాను, డెకరేషన్స్ సామాన్లను భద్రపరుస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..

కొన్నేళ్లుగా బాక్స్ నాలాలు మురుగునీటి కాలువలపై ఉన్న స్లాబులపై అక్రమ పార్కింగ్, నిర్మాణ వ్యర్థ్యాలు, బిల్డింగ్ మెటీరియల్స్ తదితర వంటి వాటిని డంపింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిలో పూడికతీత, మరమ్మతులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే ముంపునకు గురవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నాలాపైనా అక్రమ పార్కింగ్‌లు, సామగ్రి డంపింగ్‌కు అడ్డు కట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.


భగత్‌సింగ్‌నగర్‌లో బాక్స్ నాలాపై వేసిన సామగ్రి, నిలిపిన వాహనాలు


చంద్రానగర్‌లో బాక్స్ నాలాపై నిలిపిన వాహనాలు

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


కార్యాచరణను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి చంద్రమోహన్, కమిషనర్ కృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్: పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కొంపల్లి మున్సిపల్ ప్రత్యేకాధికారి చంద్రమోహన్, కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణను పురస్కరించుకుని సోమవారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ 2047' కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు చేపట్టే 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లో శుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామని, ప్రజల్లో వాటిపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయి చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నుంచి కొంపల్లి సెంట్రల్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

100 రోజుల ప్రణాళిక షురూ

దుండిగల్: దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ 100 రోజుల ప్రణాళికను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందితో 'స్వచ్ఛత ప్రతిజ్ఞ' చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి స్వచ్ఛ ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను శుభ్రం చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యాంటీ లార్వా మందును చల్లాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మున్సిపల్ రోడ్డు, డ్రైనేజీలు మరమ్మతులు చేయిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నుంచి గండిమైసమ్మ చౌరస్తా వరకు ర్యాలీ తీసి చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో గండి మైసమ్మ తహసీల్దార్ అబ్దుల్ మతిన్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, రెవెన్యూ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ ఇంజినీర్ సురేందర్ నాయక్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


గండిమైసమ్మలో ర్యాలీలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, సిబ్బంది

కార్మికుల సంక్షేమమే ధ్యేయం


వేతన ఒప్పంద పత్రాలతో కార్మిక నేత ముద్దాపురం మదన్‌గౌడ్

కుత్బుల్లాపూర్: కార్మికుల సంక్షేమమే ధ్యేయమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నేత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియా రాశీ ఎంటర్‌ప్రైజెస్ (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ)లో కార్మికులకు నూతన ఒప్పందాన్ని సోమవారం కుదిర్చారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ.. రూ.7 వేల జీతం పెంపుదల, రెండు జతల యూనిఫారాలు, నైట్ షిఫ్ట్ అలవెన్స్ కింద రూ.50, అటెండెన్స్ బోనస్ నెలకు రూ.500, వాషింగ్ అలవెన్స్ రూ.70, ఏడాదికి 5 సాధారణ సెలవులు, ఓటీ చేస్తే డబుల్ రెమ్యూనరేషన్ ఉంటుందన్నారు. లేబర్ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి సమక్షంలో వేతనం ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సుభాష్, రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవ చేసేందుకు యువత త్రివిధ దళాల్లో చేరాలి

ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ కుమార్


కల్నల్ కుమార్‌కు అక్షరాభ్యాస్‌కిట్‌ను అందజేస్తున్న ఎస్ఎంఆర్ఈసీ చైర్మన్ నల్ల మల్లారెడ్డి

పోచారం: విద్యార్థులను సమాజసేవ, దేశభక్తి, మాతృభూమి రక్షణ దిశగా అడుగులు వేసేందుకే ఎన్‌సీసీ ఏర్పాటైందని, కల్నల్ ఎం.ఎస్.కుమార్ అన్నారు. సోమవారం నారపల్లిలోని నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్‌లో కొనసాగుతున్న ఎన్‌సీసీ కేడెట్ల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శారీరక, మానసిక వికాసంతో పాటు భవిష్యత్తులో త్రివిధ దళాలలో చేరి దేశసేవచేసే అవకాశం ఎన్‌సీసీ కేడెట్లకు ఉంటుందన్నారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్న 750 మంది కేడెట్లకు అన్ని సదుపాయాలు కల్పించిన స్కూల్ సెక్రటరీ నల్ల మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎమ్ఆర్ఈసీ ప్రొఫెసర్ టీవీఎస్ఎంఆర్ భూషణ్ 'స్మార్ట్ సొల్యూషన్ ఫర్ రియల్ టైమ్ హీరోస్' అనే అంశంపై మాట్లాడారు. ఎన్‌సీసీ కేడెట్లు ఎల్లప్పుడూ.. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విధి, విపత్తుల నిర్వహణలో వచ్చే సమస్యలను తేలికగా టెక్నాలజీని వినియోగించి అధిగమించవచ్చన్నారు. ఈ శిక్షణాశిబిరంలో ఆర్మీ ఎంపికలు, ఫైర్ సేఫ్టీ డ్రిల్, విపత్తుల నిర్వహణ విధానాలు, కృత్రిమ మేధ, డిఫెన్స్ టెక్నాలజీపై వివిధ రంగాలకు చెందిన ప్రొఫెసర్లు, ఎన్‌సీసీ అధికారులు తమ విజ్ఞానం, అనుభవాలను వివరించారు. అనంతరం అక్షరాభ్యాస్‌కిట్‌ను కల్నల్‌కుమార్‌కు ఎస్ఎంఆర్ఈసీ చైర్మన్ నల్ల మల్లారెడ్డి అందజేశారు.

వైభవంగా ఆలయ ద్వితీయ వార్షికోత్సవం


కొలువు దీరిన అమ్మవారు


పూజల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్, సీసాలబస్తీలో శ్రీ వైష్ణవి దుర్గ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహా చండీహోమం, బ్రహ్మ రథోత్సవం, పల్లకీ ఉత్సవం, కుంభ దీపోత్సవం, మహామంగళ హారతి అన్నదానాలు చేపట్టారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి స్థానిక నాయకులు జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సంక్షేమ సంఘం నూతన కమిటీ

నిజాంపేట్: బాచుపల్లి మండల ముస్లిం సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్‌గా సయ్యద్ సలీం, అధ్యక్షుడిగా సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఖాన్, జనరల్ సెక్రటరీగా ఎంఏ నబీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ షకీల్, సలహాదారులుగా సయ్యద్ ఫరూఖ్, ఎండీ.జహంగీర్, ఎండీ.మొయినుద్దీన్, ఎండీ జహంగీర్, వైస్ ప్రెసిడెంట్లుగా మొహమ్మద్ సలీం, అబ్దుల్ ఖలీల్, సయ్యద్ అక్బర్, పాషాభాయ్, ఎండీ.సలీం, సయ్యద్ హబీబ్, జాయింట్ సెక్రటరీలు ఎండీ అల్తాఫ్, ఎండీ.షరీఫుద్దీన్, సయ్యద్ షా నవాబ్, షంషుద్దీన్, ఎండీ.షకీల్, ఖాజా పాషా, ఎండీ.మున్నా, ఎండీ అలీ, కోశాధికారిగా మొహమ్మద్ సగీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

ది పెంగ్విన్ సెక్యూరిటీస్ కేసు ఈవోడబ్ల్యూకు బదిలీ

జీడిమెట్ల: ది పెంగ్విన్ సెక్యూరిటీస్ కేసును జీడిమెట్ల పోలీసులు ఈవోడబ్ల్యూ (ఆర్థిక నేర విభాగానికి) ట్రాన్స్‌ఫర్ చేశారు. 3 రోజుల క్రితం జీడిమెట్ల పీఎస్ పరిధిలో ఈ కేసు కలకలం రేపింది. ఈ కేసులో 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు రాగా మొత్తం రూ.6.5 కోట్ల ఆర్థిక నేరం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. దీంతో కేసును ఈవోడబ్ల్యూకు బదిలీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లేశం తెలిపారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు


వెంకటనర్సింహారెడ్డి, తహసీల్దార్, మూడుచింతలపల్లి

శామీర్‌పేట్: నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మూడు చింతలపల్లి తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో నేటి నుంచి 12 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. మూడుచింతలపల్లి మండల రెవెన్యూ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి సభలు నిర్వహిస్తామన్నారు. నేడు మూడుచింతలపల్లి, నాగిశెట్టిపల్లి, చిన్నపర్వతాపూర్ గ్రామాల్లో నేడు సదస్సు నిర్వహిస్తామని, తహసీల్దార్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లైతే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్..


కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్


బహదూర్‌పల్లిలో కొలన్ హన్మంతరెడ్డి..

ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

నియోజకవర్గవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీలు, రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. ఎందరో ఆత్మ బలిదానాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయ్యిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. – కుత్బుల్లాపూర్ జోన్ బృందం


గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు..


గాజులరామారం కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్.


నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..


కొంపల్లిలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సతీశ్‌సాగర్..


ప్రగతినగర్‌లో అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తూ..


దూలపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ గరిసె నరేందర్‌రాజు..


జగద్గిరిగుట్టలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్.